RNI NO: TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దిన పత్రిక....

అమీన్‌పూర్‌లో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం:

పార్టీ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్.

అమీన్‌పూర్,ఏప్రిల్,27,(మెదక్ టుడే) న్యూస్:ప్రతినిధి.భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ జీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ జెండాను ఎగురవేశారు.కార్యకర్తల కోలాహలం మధ్య జరిగిన ఈ వేడుకలో కాట సునీతమ్మ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఉద్యమ రూపమే బీఆర్ఎస్: బీఆర్ఎస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఇది ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన ఒక శక్తివంతమైన ఉద్యమమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఈ

పార్టీదేనని అన్నారు.లికేసీఆర్ పాలన – ప్రజల సంక్షేమం:లి తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ఆమె గుర్తు చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు, రైతులకు రైతుబంధు వంటి పథకాల ద్వారా లభించిన గౌరవం, మహిళా భద్రత మరియు ఆదరణ కేసీఆర్ దార్శనికతకు నిదర్శనాలని కొనియాడారు.లికార్యకర్తలే పార్టీకి బలం: సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డివిజన్‌లోని వివిధ కాలనీల ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆంజనేయులు, నరసింహ, ప్రసాద్, సాయి, స్థానిక ప్రజలు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అమీన్‌పూర్‌లో మిన్నంటిన గులాబీ సంబరాలు:

జెండా ఆవిష్కరించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్.

అమీన్‌పూర్,ఏప్రిల్,27,(మెదక్ టుడే) న్యూస్:ప్రతినిధి.స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి, ఎన్నో అవమానాలను భరించి, కుట్రలను ఛేదించి, తెలంగాణ ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్వరాష్ట్రాన్ని సాధించిన జెండా మన గులాబీ జెండా“ అని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మరియు మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు.భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ ఆలయం ఎదురుగా ఉన్న చెరువు కట్ట వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడడంలో బిఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.ఈ వేడుకలో అమీన్‌పూర్ డివిజన్ స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, బోయిని బాలమని బాలరాజు, నవనీత జగదీశ్వర్, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనస్, కాటా రాజేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చౌటకురి బాలరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్ల మాధవ్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, ఇంద్రేశం జ్ఞానేశ్వర్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, బలాపూర్ నరసింగరావు, తుమ్మల ప్రతాప్ రెడ్డి, నల గోవర్ధన్ రెడ్డి, దాకనోళ్ల రాజు, ఈర్ల శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్, అమీన్పూర్ యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసిన సర్దార్ కుమార్తె వెన్నెలమ్మ,

అన్ని మండలాలలో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అని కోరిన వెన్నెలమ్మ

చేగుంట,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్:మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె అయినటువంటి వెన్నెలమ్మ కలెక్టర్ కలిసి మెదక్ జిల్లాలో ప్రతి మండల గ్రామాల్లో గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం ఆదేశించాలని ప్రజాసంఘాలు నాయకులతో కలిసి కలెక్టర్ ని కోరడం జరిగింది వెన్నెల అమ్మకు మద్దతుగా విగ్రహ ఏర్పాటు కోసం ఈరోజు చేగుంట బైపాస్ వద్ద నుండి మద్దతుగా స్వాగతం తెలియజేసిన మాల మానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకొండి స్వామికార్యక్రమంలో మద్దతుగా

తరలివెళ్లిన రాష్ట్ర మాల మహానాడు ఎమ్మార్పీఎస్ డిపిఎఫ్ మాలల కుల సమితి సిపిఎం బహుజన సంఘాలు నాయకులు మద్దతు ఇచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శ్యామల అశోక్ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండి స్వామిమాలల హక్కుల రాష్ట్ర సమితి అధ్యక్షులు మైసన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మురళి మాదిగ శంకరంపేట సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కళావతి మోహన్ నాయక్, రుద్రారం సర్పంచ్ సంతోష్ నవీన్ కుమార్,ఉపసర్పంచ్ నరసింహులు, అడ్వకేట్ సిద్ధ రాములు,వార్డు సభ్యులు మైలారం రాజు,వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామసింహాలుకలిసిఐదుగురికిగాయాలు

చేగుంట,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్:చేగుంట(నార్సింగి)గ్రామ సింహం స్వైరవిహారం చేస్తూ నలుగురిని కరిచిన సంఘటన మండల కేంద్రంలోని 1 వ వార్డు లో సోమవారం ఉదయం

చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి గల్లి లో ఆడుకుంటున్న చిన్నారిని ఒక కుక్క కరిచి అక్కడి నుంచి చాకలి గల్లీ లో వెళ్ళి అక్కడ ముగ్గురిని కరిచింది. గ్రామస్థులు కుక్కను పట్టడానికి ప్రయత్నించగా అక్కడి నుంచి పారిపోయింది. వెంటనే తీవ్ర గాయాలైన నలుగురు బాధితులను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకుని వెళ్లారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి వైద్య అధికారులు లేకపోవడం, ఎం.ఎల్.టి మాత్రమే ఉండడం తో ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. మండల వైద్య అధికారి (మహిళ) ఆరోగ్య సమస్య వల్ల దీర్ఘ కాలం సెలవులో ఉండడం, మరో వైద్యుడు కూడా సోమవారం సెలవు పెట్టడం తో, సరైన వైద్యులు లేకపోవడం తో కోపాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఒక మహిళా డాక్టరు దీర్ఘ కాలం సెలవు లో ఉన్నా, పై అధికారులు ఆమె స్థానంలో మరో వైద్యురాలిని నియమించక పోవడం తో గర్భవతులు, మహిళా రోగులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వాపోయారు. ఈ రోజు సమయానికి ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యుడు అందుబాటులో లేకపోవడం తో ఎం.ఎల్.టీ ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోవాలని సూచించారు. మెదక్ వెళ్ళడానికి 108 వాహనం కోసం చూడగా నార్సింగి కి చెందిన వాహనం మెదక్ వెళ్లగా వేచి చూడాల్సి వచ్చింది. దాదాపు గంట వేచి చూసిన తరవాత చేగుంట నుంచి 108 వాహనం రాగా అందులో మెదక కు వెళ్లారు. కుక్కల ను నివారించి, వాటి బెడద నుంచి గ్రామ ప్రజలను కాపాడాలని, అలాగే ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో మహిళా ఆరోగ్య వైద్యురాలిని ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చేగుంటఎరువులషాపులుబంద్,

చేగుంట,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్:చేగుంట మండల కేంద్రంలోఎరువులపై రవాణాచార్జీలు తగ్గించాలని, లింకులు లేకుండా యూరియా, కాంప్లెక్స్ ఎరువులు డీలర్లకు అందించాలని రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు చేగుంట మండలం లో ఉన్న సోమవారం ఎరువుల షాపుల డీలర్లు షాపులు బందు చేసి నిరసనకు దిగారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల ఉత్పత్తిదారులు రవాణా చార్జీల భారం మోపడం వల్ల రైతులకు ఎమ్మార్పీకి ఎరువులు విక్రయించే పరిస్థితి లేకుండా పోయిందని, లింకులు పెట్టి ఎరువులు ఇవ్వడం వల్ల ఇబ్బంది కలుగుతుందని

ఎరువుల డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మెదక్ రాములు, ఉపాధ్యక్షులు మిర్పకాయ వెంకటేశం, శ్రీకాంత్ యాదవ్, గంప రాజు, ప్రశాంత్, గంగాధర్, యట బాలకృష్ణ, బోయిని స్వామి, మహేష్, ఊప్పల వెంకటేష్, నాగరాజు, రవి, రాజు, ప్రశాంత్, రాకేష్ రాజలింగం, సంజీవ్,అవినాష్, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా నియామకం

తెలంగాణ ఉద్యమకారులకు లభించిన గౌరవం

ఎమ్మెల్సీ కోదండరాం కు శుభాకాంక్షలు,పి.వెంకట్ రాంరెడ్డి

(స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్:తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ ఉద్యమకారుడు, టీజేఏసీ (పొలిటికల్ జేఏసీ) మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యం. కోదండరాం ఎమ్మెల్సీగా నియామకం కావడం తెలంగాణఉద్యమకారులందరికీ గౌరవప్రదమైన విషయం అని తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కోదండరాం కు ఈ గుర్తింపు రావడం

సంతోషకరమని తెలిపారు.ఎమ్మెల్సీగా కోదండరాం నియామకానికి ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రివర్గానికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, అలాగే ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్ గారికి పి. వెంకట్ రాంరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్:హవేలీ ఘనపూర్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రోహిత్ రావు 65 మంది లబ్ధిదారుల చెక్కుల పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా “కళ్యాణ లక్ష్మి” పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరై అర్హులైన పేద కుటుంబాల యువతులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో

ఉపయోగకరమని తెలిపారు. అమ్మాయిల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది కుటుంబాలు లాభపడుతున్నాయని అన్నారు.అలాగే, సమాజంలో అమ్మాయిల పట్ల గౌరవం పెరగడానికి, బాల్య వివాహాలు తగ్గడానికి కూడా ఈ పథకం దోహదపడుతోందని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పిల్లలను ఒంటరిగా ఈతకు పంపొద్దు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు-ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్

పిల్లలను సృజనాత్మకత వైపు మళ్లించండి-పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగల్చవద్దు

పాపన్నపేట,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్ :వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తత పాటించాలని ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు.మండల కేంద్రమైన పాపన్న పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రక్షాళన లో భాగంగా చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. నీటి లోతు తెలియకపోవడం, జారి పడటం వంటి కారణాలతో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచుగావెలుగుచూస్తున్నాయనిపేర్కొన్నారు.కంటికిరెప్పలాకాపాడుకోవాల్సిన పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు ఈత నేర్పించాలనిఅనుకుంటే తప్పనిసరిగా తల్లిదండ్రులు, పెద్దల పర్యవేక్షణలోనే

నేర్పించాలని సూచించారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదం జరిగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలేవిషాదంగామారకూడదన్నారు .అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్లప్రమాదాలుచోటుచేసుకున్న ఘటనలను గుర్తు చేస్తూ, అటువంటి చర్యలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులనుహెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లుతేలితేతల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వేసవి కాలంలో పిల్లలు ఎక్కువ సమయం ఖాళీగా ఉండే పరిస్థితుల్లో, వారిని ఇంట్లోనే ఉంచి చదువు, క్రీడలు లేదా ఇతర సృజనాత్మక కార్యకలాపాల వైపు దారి చూపాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ సమిష్టిగా బాధ్యత వహించాలని కోరారు.ఈ సందర్భంగా పిల్లలకు క్యారం బోర్డు, వాలీబాల్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దాం,మాజీఉపసర్పంచ్ ఖలీం,నాయకులు సంగమేష్, శివయ్య, కిష్టయ్య, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చేగుంట,ఏప్రిల్,27,మెదక్ టుడే న్యూస్:చేగుంట మండల పరిధిలోని చందాయిపేట్, గ్రామం లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సొసైటీ సి ఈ ఓ సంతోష్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ముఖ్యంగా సన్న రకం వడ్లకు ప్రభుత్వం క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం

లో సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, సొసైటీ సీఈవో సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ నాగేష్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, వార్డ్ మెంబర్లు, అచ్చంపేట యాదగిరి, రైతులు, బాస రాజు, అవుబోతు నాగరాజు, మైసూరి దుర్గయ్య,వడ్ల బ్రహ్మచారి, నీరుడి నారాయణ, అవుబోతు రమేష్,అల్లడి మల్లయ్య, బండ మల్లయ్య, సి హెచ్ రాజు, ఆనందన్ ప్రసాద్,, సాయిబాబా,సొసైటీ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.